www.eenadupratibha.net

# 202

III

Total No. of Questions : 16
Total No. of Printed Pages : 4

Regd. No. | | | | | | | | | | |

**Part-II**

## TELUGU, Paper-II

*(Second language)*

***Time : 3 Hours]*** ***[Max. Marks : 100***

**గమనిక :** ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.

**1.** ఈ క్రింది వాటిలో ఏదైనా **ఒక** పద్యానికి ప్రతిపదార్థము, తాత్పర్యము వ్రాయండి. **1×10=10**

(a) వరమునఁ బుట్టితిన్ భరత వంశముఁ జొచ్చితి నందుఁ బాండు భూ
వరునకుఁ గోడలైతి జనవంద్యులఁ బొందితి నీతివిక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపు గాంచితిన్
సరసిజనాభ యిన్నిటఁ బ్రశస్తికి నెక్కిన దాన నెంతయున్.

(b) రాజుల్మత్తులు, వారి సేవ నరకప్రాయంబు, వారిచ్చు నం
భోజాక్షీ చతురంతయాన తురగీ భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్, తదపేక్ష చాలు, పరితృప్తి పొందితిన్, జ్ఞాన ల
క్ష్మీ జాగ్రత్పరిణామమిమ్ము, దయతో శ్రీకాళహస్తీశ్వరా!

**2.** ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక** ప్రశ్నకు 25 పంక్తులలో సమాధానం రాయండి. **1×8=8**

(a) దశరథుని శాపవృత్తాంతం వివరించండి.

(b) భక్తుడితో పుష్పాలు ఏమని అన్నాయి?

**3.** ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక** ప్రశ్నకు 25 పంక్తులలో సమాధానం రాయండి. **1×8=8**

(a) గంగ రేగి చెట్టు కథావస్తువును వివరించండి.

(b) అన్నమయ్య జీవన వృత్తాంతాన్ని వివరించండి.



**P.T.O.**

www.eenadupratibha.net

www.eenadupratibha.net



**4.** ఈ క్రింది వానిలో ఏదైనా **ఒక** ప్రశ్నకు 25 పంక్తులలో సమాధానం రాయండి. **1×8=8**

(a) 'వర్ణాంతర వివాహాలే – వర్ణ వ్యవస్థకు పరిష్కారం' అంటూ 'పడిపోయిన అడ్డుగోడలు' నాటికలో రచయిత ఎలా నిరూపించాడు?

(b) 'పగ' నాటికలోని ప్రధాన వృత్తాంతాన్ని వివరించండి.

**5.** ఈ క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2×3=6**

(a) కోటరంబుదగ జేయుదునో ?

(b) శాపింప రఘుకుల క్షయము కాగలదు ?

(c) తల్లికి బిడ్డకు వేఱుసేతువే ?

(d) కానరాని భానువులెందరో.

**6.** ఈ క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2×3=6**

(a) ఇంటిదొంగ ప్రాణగండం.

(b) అందాలన్నీ ఒక్క మాలనే గుచ్చాడే ఆ బ్రహ్మదేవుడు ?

(c) దెబ్బలకు భూతాలు ఝడుస్తయి.

(d) మట్టిపెంకు మాణిక్యమౌతుందట్రా !

**7.** ఈ క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **2×3=6**

(a) దుశ్శాసనుడు చేసిన అకృత్యమేమిటి?

(b) ముని దంపతులు దశరథుని ఎట్లు శపించిరి?

(c) రాజ దూషణం గురించి వివరించండి.

(d) పుష్పాలను మానవులు ఎలా బాధపెడుతున్నారు?

**8.** ఈ క్రింది వానిలో ఏవైనా **రెండింటికి** 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **2×3=6**

(a) వాఘోరా నది పుట్టుక, విశేషాలను తెల్పండి.

(b) పల్లె వాతావరణాన్ని గంగరేగి చెట్టు కథ ఆధారంగా వర్ణించండి.

(c) 'బ్రహ్మ మొకటే' సంకీర్తనలోని భావాన్ని వివరించండి.

(d) నూతలపాటి గంగాధరం జీవనరేఖలు తెలియజేయండి.



www.eenadupratibha.net

www.eenadupratibha.net



**9.** ఈ క్రింది విషయాన్ని సంక్షిప్తీకరించండి. **1×6=6**

'చెట్లు కూలుతున్న దృశ్యం' శీర్షిక లాగే ఆ ఖండికలోని కవితా శైలి కూడా విలక్షణమైనది. అంతర్వీక్షణ నుంచి సమాజాన్ని దర్శించే వచన కవితా శాఖకి ఈ ఖండిక అధ్యక్షత వహిస్తున్నది. అంతర్వీక్షణలో అజంతా భావుకత బలంగా పలుకుతుంది. సమాజాన్ని దర్శించే విధానంలోనూ కవి సంస్కారంలోని సునిశితత్వం వెల్లడవుతుంది. ఆదర్శాలన్నీ ఆచరణలో కల్లలైపోగా అతడు చతికిలపడ్డాడు. విఫలమైన ఆదర్శాలే అతన్ని బాధించసాగాయి – అన్న విషయాన్ని ఆవిష్కరించడంలో అజంతా తన కల్పనా బలంతో దాన్నొక దృశ్యంగా మన కళ్ళముందు ఎట్లా రూపు కట్టిస్తాడో చూడండి, 'తలక్రిందులైన స్వప్నం మీద శల్యాకారంగా కూర్చున్న కుర్రవాడు. ఆపాదమస్తకం సూదులతో ముస్తాబై ఉన్నవాడు.'

**10.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** లక్షణాన్ని తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. **1×5=5**

*(a)* ఉత్పలమాల *(b)* ముత్యాలసరం *(c)* ద్విపద

**11.** ఈ క్రింది పద్యపాదానికి గురు, లఘువులు గుర్తించి, గణ విభజన చేసి, యతి ప్రాసలను గుర్తించి ఏ పద్యమో తెలపండి. **1×5=5**

''కొడుకుల్ పుట్టరటంచునేడ్తు రవివేకుల్ జీవనభ్రాంతులై''

**12.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** అలంకార లక్షణం తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. **1×5=5**

*(a)* లాటానుప్రాస

*(b)* ఉత్ప్రేక్షాలంకారం

*(c)* శ్లేషాలంకారం

**13.** ఈ క్రింది పద్యభాగంలోని అలంకారాన్ని గుర్తించి లక్షణ సమన్వయం చేయండి. **1×5=5**

''మా కుత్తు జూడక మముగొని క్రాలు
శోకాగ్నులారవు చూపవే వాని''

**14.** ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. **1×6=6**

Let us adopt simple living and high thinking. Let us not be extravagant. Let us avoid waste. Let us practice frugality. Let us share what we have with our less fortunate fellow citizens.



www.eenadupratibha.net

www.eenadupratibha.net



**15.** ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి. **5x1=5**

(a) తిక్కన వ్రాసిన పద్యాలెన్ని?

(అ) 15 (ఆ) 18

(ఇ) $2\frac{1}{2}$ (ఈ) 1

(b) ముని దంపతులకు అగ్ని సంస్కారములు ఎవరు చేసిరి?

(అ) యజ్ఞదత్తుడు (ఆ) దశరథుడు

(ఇ) దేవేంద్రుడు (ఈ) రాముడు

(c) కాళము – అంటే ఏమిటి?

(అ) గబ్బిలము (ఆ) ఏనుగు

(ఇ) సాలె పురుగు (ఈ) పాము

(d) అజంతా గుహలు ఎన్ని ఉన్నాయి?

(అ) 29 (ఆ) 22

(ఇ) 19 (ఈ) 23

(e) యశోదారెడ్డి రచించిన కథలో ప్రాముఖ్యత ఉన్న చెట్టు

(అ) వేప (ఆ) మామిడి

(ఇ) గంగరేగి చెట్టు (ఈ) అరటి

**16.** ఈ క్రింది వానిని జతపరుచుము. **5x1=5**

(a) మహాభారతం (అ) గోనబుద్ధారెడ్డి

(b) శ్రీ అనగా అర్థం (ఆ) అన్నమయ్య

(c) అగ్నిధార (ఇ) సాలె పురుగు

(d) రంగనాథ రామాయణం (ఈ) తిక్కన

(e) బ్రహ్మమొక్కటే (ఉ) దాశరథి

---



25-4

www.eenadupratibha.net